కుటుంబ సర్వేను పక్కాగా నిర్వహించాలి

- మేడ్చల్ -మల్కాజిగిరి కలెక్టర్ గౌతమ్ ఆదేశం
- సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం

కీసర, నవంబర్ 6: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వేలో కుటుంబాల సంఖ్యను పక్కాగా లెక్కించాలని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఎన్యూమరేటర్లను ఆదేశించారు. ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా కీసర మండలం రాంపల్లిదాయర, గోధుమకుంట గ్రామాల్లో నిర్వహించిన సర్వేను అదనపు కలెక్టర్ రాధిక గుప్తాతో కలిసి కలెక్టర్ గౌతమ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సర్వే పూర్తయ్యేనాటికి గ్రామాల్లో కచ్చితమైన కుటుంబాల సంఖ్య రావాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఇక్కడ ఇండ్లు ఉండి, ఇతర జిల్లాల్లో నివాసం ఉంటున్న వారి వివరాలు ఒక చోట మాత్రమే నమోదు చేసేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సర్వేకు సంబంధించి ప్రొఫార్మాను భద్రపరిచేందుకు అవసరమైన సామగ్రిని ఎన్యూమరేటర్లకు అందించాలని నోడల్ అధికారులకు సూచించారు. ఇంటింటికీ అంటించిన స్టిక్కర్లను పరిశీలించి సర్వే వివరాలను తెలుసుకున్నారు. ఎన్యూమరేటర్లకు కుటుంబసభ్యులంతా తమ ఆధార్ కార్డులోని వివరాలు తెలుపాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ వినోద్‌కుమార్, ఎంపీడీవో గ్యామా, నోడల్ అధికారి నాగార్జున్, వార్డు అధికారి రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

రాంపల్లిదాయరలో ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న సూచనలిస్తున్న కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తదితరులు

కాప్రా : సైనిక్‌పురిలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఆయన నివాసంలో సర్వే వివరాలను వివరిస్తున్న సర్కిల్ డీసీ జగన్, అధికారులు

కాప్రా సర్కిల్‌లో సర్వేను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి

కాప్రా/మల్లాపూర్, నవంబర్ 6 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను బుధవారం కాప్రా సర్కిల్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. డిప్యూటీ కమిషనర్ డి. జగన్ ఆధ్వర్యంలో ఎన్యూమరేటర్లు, సర్వే బృందం సైనిక్‌పురిలోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి సర్వేలో సేకరించే వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లకు సర్వే కిట్లను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ ఆనంద్, ప్రాజెక్టు

మీర్‌పేట్ హెచ్‌బికాలనీ, మల్లాపూర్ డివిజన్లలో..

మీర్‌పేట్ హెచ్‌బికాలనీ డివిజన్‌లో సమగ్ర ఇంటింటి సర్వేను స్థానిక కార్పొరేటర్ జే.ప్రభుదాస్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ షానవాజ్, బిల్‌కలెక్టర్ నరేశ్, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు. మల్లాపూర్ డివిజన్‌లో సర్వేను స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పరిశీలించారు.

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో..

మేడ్చల్ రూరల్ : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ఇంటింటి కుటుంబ సర్వేను బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించి వివరాలు తెలుపాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ స్వామి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు , మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటికీ స్టిక్కర్లు

కుటుంబ సర్వేను మేడ్చల్ మండలంలో బుధవారం ప్రారంభించారు. ముందుగా పలు గ్రామాల్లో సిబ్బంది ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అంటిస్తున్నారు. మూడు రోజుల పాటు స్టిక్కర్లు అంటించి ఈనెల 9 సర్వే చేపట్టనున్నట్లు ఎంపీడీఓ వసంతలక్ష్మి తెలిపారు.

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో..

పీర్జాదిగూడ : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ అమర్‌సింగ్ కుల గణన సర్వేను ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శివకుమార్ గౌడ్, కమిషనర్ త్రిశేశ్వర్‌రావు, కార్పొరేటర్ నవీన్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు, నాయకులు సతీశ్‌గౌడ్, అంజిరెడ్డి, అధికారులు ఉన్నారు.

జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో..

జవహర్‌నగర్ : జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో మేయర్ శాంతి ఆధ్వర్యంలో బుధవారం సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బోడుప్పల్‌లో..

బోడుప్పల్: ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే బుధవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేయర్ అజయ్‌యాదవ్ ప్రారంభించారు. ప్రజలు సర్వేకు సహకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిషనర్ రామలింగం, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడలో సర్వేను ప్రారంభించిన మేయర్ అమర్‌సింగ్, డిప్యూటీ మేయర్ శివకుమార్‌గౌడ్

మేడ్చల్ రూరల్ : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో సర్వేను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి

మేడ్చల్ :ఇంటికి స్టిక్టర్ అంటిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దీపికానర్సింహారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు

చర్లపల్లి డివిజన్‌లో సర్వే వివరాలను కార్పొరేటర్ బొంతు శ్రీదేవిని అడిగి తెలుసుకుంటున్న జడ్పీ హేమంత్ కేశవ్ పటేల్

ఆఫీసర్ సుకీర్తి, తహసీల్దార్ అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తూంకుంటలో సర్వేను పరిశీలించిన కలెక్టర్ గౌతమ్

శామీర్‌పేట : తూంకుంట మున్సిపాలిటీలో బుధవారం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించారు. కౌన్సిలర్ కోమటిపల్లి సురేశ్ ఆధ్వర్యంలో 8, 9 వార్డుల్లో సర్వేనుమున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు, కమిషనర్ వెంకట గోపాల్ ప్రారంభించారు. 3వ వార్డు అంతాయపల్లిలో సర్వే జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ గౌతమ్ పాత్రు, అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా పరిశీలించారు. వార్డులో పర్యటిస్తూ అధికారులు, ఎన్యూమరేట్లకు సూచనలు చేశారు. 4వ వార్డులో కౌన్సిలర్ మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సర్వేలో భాగస్వాములు కావాలి : జడ్పీ హేమంత్ కేశవ్

చర్లపల్లి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జీహెచ్‌ఎంసీ ఈస్ట్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటేల్, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ రెడ్డికాలనీలో సమగ్ర కుటుంబ సర్వేను వారు కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేలో భాగంగా ఇంటికి వచ్చే అధికారులకు తమ పూర్తి సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

బీసీలను ఆదరించింది.. బీఆర్ఎస్సే!

- మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

ఘట్‌కేసర్‌లో కులగణన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

ఘట్‌కేసర్,నవంబర్ 6: బీసీలను అన్ని విధాలా ఆదరించి సహకరించింది.. బీఆర్ఎస్ పార్టీయేనని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై బుధవారం ఘట్‌కేసర్ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశాన్ని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన కులగణన కార్యక్రమం మంచిదేనన్నారు. సర్వేతో బీసీలకు ఇప్పటికైనా న్యాయం జరగాలన్నారు. జనాభాలో 50శాతం ఉన్న బీసీలను ప్రభుత్వం ధనవంతులుగా చేయాలని పేర్కొన్నారు.

పాఠశాలలు బంద్‌తో విద్యార్థులకు నష్టం

ప్రభుత్వం చేపట్టిన సర్వేతో ప్రభుత్వ పాఠశాలలు మధ్యాహ్నం నుంచి బంద్ కావడంతో విద్యార్థులకు నష్టం జరుగుతుందని సమావేశంలో ఘట్‌కేసర్ రైతు సొసైటీ డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి అభ్యతరం తెలిపారు.

పోచారం మున్సిపాలిటీ పరిధిలో..

ఘట్‌కేసర్ రూరల్ : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తెలిపారు. బుధవారం పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నాసగర్‌లో సమగ్ర సర్వేను ఆయన ఇంటికి స్టిక్కర్ అంటించి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే సూచించారు.

ఎల్‌వోసీ అందజేత

పోచారం మున్సిపాలిటీ నారపల్లికి చెందిన షేక్ అంజాద్ భార్య సౌలే బీ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. ఆమెకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.2 లక్షల ఎల్‌వోసీని ఎమ్మెల్యే మల్లారెడ్డి అందజేశారు.

నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో..

మేడ్చల్ కలెక్టరేట్ : నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో బుధవారం ఇంటింటి సర్వేను ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు కౌకుంట్ల చంద్రారెడ్డి, వసుపతి ప్రణీత, వైస్ చైర్మన్లు మల్లేశ్, నరేందర్‌రెడ్డి, కమిషనర్లు భాస్కర్‌రెడ్డి, నాగమణి, మేనేజర్లు చంద్రశేఖర్, వెంకటేశ్, ప్రత్యేక అధికారులు చంద్రకళ, శ్యామ్‌ప్రకాశ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

బీసీలకు న్యాయం జరిగేనా? : ఎమ్మెల్యే మర్రి

మల్కాజిగిరి, నవంబర్ 6: కులగణనతో ఇప్పటికైనా బీసీలకు న్యాయం జరిగేనా? అని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మల్కాజిగిరి సర్కిల్ విష్ణుపురంకాలనీలో కులగణన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అల్వాల్ సర్కిల్‌లలో కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్‌రెడ్డి, సబితాకిశోర్ కులగణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కులగణ వల్ల బీసీలలో అన్ని కులాలకు అవకాశాలు రావాలన్నారు. కార్యక్రమంలో మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్‌ల డీసీలు రాజు,శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విష్ణుపురికాలనీలో కులగణన సర్వేను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మల్లాపూర్, నవంబర్ 1 : ఉప్పల్ నియోజకవర్గంలో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మల్లాపూర్ డివిజన్ పరిధి బాబానగర్ కాలనీలో రూ.22 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. కాలనీల్లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎం. సతీశ్, మేనేజర్ సిరాజుద్దీన్, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కుంటి కృష్ణ, శ్రీనివాస్ గౌడ్, వాసుగౌడ్, సత్తిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

బాబానగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

రైల్వే కార్మికుల సమస్యల పరి ష్కారానికి కృషి

చర్లపల్లి, నవంబర్ 6 : రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారానికి దక్షణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ కృషి చేస్తున్నదని సికింద్రాబాద్ డివిజనల్ మజ్దూర్ యూనియన్ కార్యదర్శి పి.రవీందర్ అన్నారు. రైల్వే ఘట్‌కేసర్ బ్రాంచ్ మజ్దూర్ యూనియన్ ప్రతినిధులు చర్లపల్లి, మౌలాలి, అమ్ముగూడ రైల్వేస్టేషన్లలో ఎల్సీగేట్ గ్యాంగ్ యూనిట్లలో పర్యటించి రైల్వే కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ 4,5,6 తేదీల్లో నిర్వహించే యూనియన్ ఎన్నికల్లో మజ్దూర్ యూనియన్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఘట్‌కేసర్ బ్రాంచ్ చైర్మన్ విజయ్‌కుమార్, కార్యదర్శి శ్రీనివాస్, ప్రతినిధులు దిలీప్‌కుమార్, వెంకటేశ్వర్లు, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

చర్లపల్లి రైల్వేస్టేషన్‌లో కార్మికులతో కలిసి నినదిస్తున్న మజ్దూర్ యూనియన్ నాయకులు

పోచారం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 6 : పోచారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ నారపల్లి బృందావన్ కాలనీలో రూ. 10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. మున్సిపాలిటీ ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మహేశ్, నాయకులు నర్సింహా, స్వామి, బుచ్చిరెడ్డి, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బృందావన్ కాలనీలో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ వైర్మన్ కొండల్ రెడ్డి

నల్ల పోచమ్మ ఆలయ నిర్మాణానికి విరాళ ం

రామంతాపూర్,నవంబర్ 1 : రామంతాపూర్‌లో నల్ల పోచమ్మ దేవాలయ నిర్మాణానికి తన పుట్టిన రోజు సందర్భంగా మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నానాగేశ్వర్‌రావు బుధవారం రూ. లక్షా 50 వేల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నల్ల పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి తనవంతుగా సహకారం అందించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు సూరం శంకర్, చాంద్‌పాష, రామసహాయం శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, నర్సింహా, శంభుసాయి, మనీశ్, శ్రీనివాస్, సాగర్, ఆపిల్ శీను, నందు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ సభ్యులకు రూ. లక్షా 50 వేల చెక్కు అందిస్తున్న మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నా నాగేశ్వర్‌రావు

అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేస్తాం..

కాలనీలో రోడ్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్

ఉప్పల్, నవంబర్ 6 : కాలనీల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేస్తామని నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్ అన్నారు. నాచారం డివిజన్‌లోని రాఘవేంద్రనగర్, అన్నపూర్ణకాలనీలో బుధవారం కార్పొరేటర్ పర్యటించి మాట్లాడారు. పెండింగ్ పనులను త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు సాయిజెన్‌శేఖర్, విఠల్‌యాదవ్, భూపాల్‌రెడ్డి, భిక్షపతి, కాలనీవాసులు పాల్గొన్నారు.

జెట్టింగ్ యంత్రం ప్రారంభం

జవహర్‌నగర్, నవంబర్ 6: మ్యాన్ హోల్స్‌ను ఇప్పటిదాకా పారిశుధ్య కార్మికులే శుభ్రం చేసేవారని, దాంతో వారు అనారోగ్యం బారిన పడేవారని ఇకపై జెట్టింగ్ యంత్రంతో మురుగు నీటి సమస్యను పరిష్కరించవచ్చని మేయర్ శాంతి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో డ్రైనేజీల్లో చెత్తను తొలగించేందుకు ఏర్పాటు చేసిన జెట్టింగ్ యంత్రాన్ని బుధవారం మేయర్ శాంతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు వేణు, బాబు, నవీన్‌కుమార్, రోజా, శారద, నాగరాణి వెంకటేశ్‌గౌడ్, మేనేజర్ నగేశ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

రామంతాపూర్,నవంబర్ 2 : నందమూరి జానకీరామ్ తనయుడు తారకరామారావు పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఆయన అభిమానులు కాపు యువ నాయకుడు గడ్డం రవికుమార్, షర్బుద్దీన్ రామంతాపూర్‌లోని మమతా ఓల్డ్ ఏజ్ హోమ్‌లో వృద్ధులకు దుప్పట్లు, బెడ్ షీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ ఘంటాడి కృష్ణ,ఎండీ ముస్తాక్, తదితరులు పాల్గొన్నారు.

మౌలాలి గుట్ట ర్యాంప్ పనులు పూర్తి చేయండి

- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

బోయిన్‌పల్లి క్యాంప్ కార్యాలయంలో మౌలాలి ర్యాంప్ నిర్మాణ పనులపై అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 6: మౌలాలి గుట్ట పైకి ర్యాంప్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మౌలాలి గుట్టపైకి వెళ్లే ర్యాంప్ నిర్మాణ పనులపై ఎమ్మెల్యే అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మౌలాలి గుట్టపైకి ర్యాంప్ నిర్మించేందుకు రూ. 20 కోట్లు మంజూరు చేసిందన్నారు. ప్రస్తుతం నిర్మాణపనులు నత్తనడకన సాగుతుండడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నాణ్యతా లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ డీఈ రేణుక, ఏఈ ప్రశాంత్,అమీనుద్దిన్, భాగ్యనందరావు, ఉస్మానుద్దీన్, ఇబ్రహీం, వంశీ ముదిరాజ్, రజాఅలీ, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు : ఎమ్మెల్యే మర్రి

కాలనీల్లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం మల్కాజిగిరి డివిజన్ విష్ణుపురి ఎక్స్‌టెన్షన్‌లో రూ.8 లక్షలతో కొత్తగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దేశ రక్షణలో ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయాలి

- సీఐఎస్ఎఫ్ క్యాడెట్ల అవుట్ పాసింగ్‌లో అకాడమీ డైరెక్టర్ సునీల్ ఇమ్మానుయేల్

జవహర్‌నగర్, నవంబర్ 6: భద్రతలో ప్రపంచ దేశాలకు దీటుగా భారత్ పోటీ పడుతుందని, జాతీయ విపత్తుల్లో 'సీఐఎస్ఎఫ్' సేవలు నిర్విరామమని నేషనల్ ఇండస్ట్రీయల్ సెక్యూరిటీ అకాడమీ డైరెక్టర్ సునీల్ ఇమ్మానుయేల్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. హకీంపేటలోని నేషనల్ ఇండస్ట్రీయల్ సెక్యూరిటీ అకాడమీలో శిక్షణ పొందిన సీఐఎస్ఎఫ్ క్యాడెట్లకు బుధవారం అవుట్ పాసింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నీసా డైరెక్టర్ సునీల్ ఇమ్మానుయేల్ పాల్గొని మాట్లాడుతూ.. పోటీ ప్రపంచానికి అనుగుణంగా అత్యాధునిక టెక్నాలిజీతో క్యాడెట్లకు నీసాలో శిక్షణ అందిస్తున్నామన్నారు. దేశ భద్రతలో అలసత్వం ప్రదర్శించరాదని, అధికారులు దేశాభివృద్ధికి పాటుపాడలని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో సీఐఎస్ఎఫ్ పోలీసులు ముఖ్య భూమిక పోషించాలన్నారు. అవుట్ పాసింగ్‌లో 27 మంది పురుష అసిస్టెంట్ కమాండెంట్లు, ఇద్దరు మహిళా అసిస్టెంట్ కమాండెంట్లు, 17 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు శిక్షణ పూర్తిచేసుకున్నారు. వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన సబ్ ఆఫీసర్ ఉత్తర ఇండోర్, అవుట్‌డోర్ ఈవెంట్‌లో రామ్మూర్తి, అసిస్టెంట్ కమాండెంట్ యోగేష్‌శర్మకు ట్రోఫీలు అందజేశారు. కమాండెంట్లకు వారి తల్లిదండ్రులు స్టార్‌లను పెట్టారు. కార్యక్రమంలో నీసా అధికారులు, క్యాడెట్లు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న క్యాడెట్ల విన్యాసాలు, మాట్లాడుతున్న నీసా డైరెక్టర్ సునీల్ ఇమ్మానుయేల్

ఈనెల 30న అయ్యప్ప మహాపడిపూజ

కీసర, నవంబర్ 6; శ్రీ తత్వమసీ సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 30న అయ్యప్ప మహాపడిపూజనిర్వహించనున్నట్లు అయ్యప్ప గురుస్వామి, మాజీ జడ్పీటీసీ బెస్త వెంకటేశ్ తెలిపారు. కీసర మండలం చీర్యాల్ చౌరస్తాలోని శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానంలో బుధవారం మహాపడిపూజ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఇతర ప్రాంతాల్లోని అయ్యప్ప భక్తులకు ఈ మహాపడిపూజ తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, నిర్వాహకులు, గురుస్వాములు మురళీ, నాగరాజు, జైహింద్, జంగయ్య, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి స్థాయిలోనే నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి

మేడ్చల్,నవంబర్ 6: విద్యార్థి స్థాయిలోనే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి త్రిశూల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ లోకనాథం విద్యార్థులకు సూచించారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం స్టూడెంట్ యాక్టివిటీ కమిటీ(ఎస్ఏసీ)ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అవలర్చుకుంటే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. సమాజం, ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకోవాలని, నైపుణ్యాలు సాధించాలని సూచించారు. సాక్ కోఆర్డినేటర్ పురుషోత్తమ్ ప్రసాద్ మాట్లాడుతూ.. సాక్‌లో ఐదు రకాల క్లబ్‌లు ఉంటాయని, వాటి ద్వారా వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో స్టూడెంట్ అఫైర్స్ డీన్ వెంకట రావు, సీఎస్‌సీ డీన్ డాక్టర్ మురళీ, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

నూతనంగా ఎంపికైన స్టూడెంట్ యాక్టివిటీ కమిటీ సభ్యులు

కీసరగుట్టలో స్వామివారికి రుద్రాభిషేకం

కీసర, నవంబర్ 6 : కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి గర్భాలయంలో శివలింగానికి బుధవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ తటాకం నారాయణశర్మ, వేదపండితులు, ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ, ఈఓ కట్టా సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలి

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 6: ప్రభుత్వ ఆసుపత్రులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బీ. కొండల్‌రెడ్డి తెలిపారు. కొరైములు